జిల్లాలో చంద్రబాబు 22, 23, 24 తేదీల్లో పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఈనెల 22 న రాజాం, 23న బొబ్బిలి, 24న విజయనగరం నియోజకవర్గాలలో పర్యటించనున్నారని పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పర్యటన వివరాలను వెల్లడిం చారు. ఈ పర్యటన సందర్భంగా బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయ కమిటీ సభ్యులు పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పొలిట్‌బ్యూరో సభ్యులు పూస పాటిఅశోక్ గజపతి రాజు, విజయనగరం నియోజకవర్గ ఇంచార్జ్ అదితి గజపతి రాజు కలిసి పర్యటన షెడ్యూల్, ఏర్పాట్లు పై సమీక్షించారు. అనంతరం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున తో కలిసి రాజాం లో మాజీ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి బేబీ నాయన, కలిసి పర్యటన విషయమై చర్చించు టకు సమావేశమవడం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అందరు మన నాయకుని పర్యటనను విజయవంతం చేయాలని నాగార్జున కోరారు.

క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలి

ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిల్లాస్థాయి తో పాటు రాష్ట్రస్థాయిలోనూ క్రీడా కారులు రాణించాలని ఎమ్మెల్సీ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని స్పార్టాన్ బాడ్మిం టన్ అకాడమీ ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్ 14, 17 బాల బాలికల బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలను ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా, రాష్ట్రస్థాయిలోను బాగా రాణించి మంచి పేరు ప్రతిష్ఠలను తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, డాక్టర్ ఎస్.వి.సత్య శేఖర్, స్పార్టాన్ బ్యాడ్మిం టన్ అకాడమీకి చెందిన విజయరామరాజు, స్నేహ స్వచ్ఛంద సంస్థ సభ్యులు వి.రాము, ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో నిలవాలి

విశాలాంధ్ర-గుర్ల: బాలికలు అన్నిరంగాల్లో రాణించి అభివృద్ధి పదంలో ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గుర్ల లో గల కేజీబీవి కేంద్రా న్ని సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యంగా కిషోర బాలికలు సరైన సమతుల్య ఆహారం ను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఇపుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటిని సాధించడానికి ప్రణాళికలు రచించుకొని అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఆ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి బాలలు విషయం లో అధిక ప్రాధాన్యతను ఇచ్చి విద్య మరియు వైద్యం కోసం అధిక నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. పిల్లలు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని తెలిపారు. పిల్లలు గుడ్ టచ్ బేడ్ టచ్ గురుంచి అవగాహణ కలిగి ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, బాలలు కోసం రూపొందించ బడిన చట్టాలను తెలుసుకోవాలని చెప్పారు. బాలికలు అందరూ తల్లి దండ్రులుతో స్నేహ పూర్వకముగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ప్రిన్సిపల్ దబ్బాడ జానకి,సిబ్బంది, ఇజ్జిరోతు ప్రసాద్ పాల్గొన్నారు.

40 క్వింటాల పిడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: మండలంలో బుదవారం గజరాయనివలస గ్రామంలో 40 క్వింటాల పిడీస్ రైస్ ను రెవెన్యూ మరియు విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు అని విలేకర్ తో రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు.

హాకీ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఆరుగురు జిల్లా విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక నెల్లిమర్ల థామస్ పేట ఫుట్బాల్ గ్రౌండ్స్ లో ఎస్‌జిఎఫ్ యు 14, 17 సంవత్సరాల బాల బాలికల జిల్లా స్థాయి హాకీ క్రీడాపోటీలకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండలక్ష్మీపురం, గరివిడి మండలం కు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరందరూ అనంతపూర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటారని హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తెలియజేశారు. ఈ ఎంపికపై హై స్కూల్ హెచ్ఎం పివి బాబురావు, ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

బాల్య వివాహాలపై మరింత అవగాహన అవసరం

వెలుగు ఆద్వర్యంలో గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర-జామి: నేటి సమాజంలో ఇంకా బాల్య వివాహాలను ప్రోత్స హిం చడం అత్యంత దారుణమైన విషయ మని జెడ్‌పిటిసి గొర్లె సరయు, ఎంపిడివో ఎం.సతీష్ అన్నారు. బుధ వారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఐకెపి ఆద్వర్యంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఆగాలని తెలిపే గోడపత్రికలను ఆవిష్కరణ చేసారు. ఎపిఎం మధుమహేష్ ఆద్వర్యంలో ఏర్పా టుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలని సూచించారు. మహిళలపై అత్యాచారాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మహిళలకు అవసరమైన సమయంలో హెల్ప్‌లైన్ నెం.112ను, సైబర్ క్రైం.నెం.1930ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి వై.లక్ష్మి. ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ఝాన్సీ, ఉపాధి ఎపివోలు శేఖర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ యాప్లో వివరాలు నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-రేగిడి : గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పనుల వివరాలను ఎన్ఎంఎంఎస్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఎంపీడీవో కాశీ విశ్వనాధరావు, ఏపీవోసంకాబత్తుల హరినాథ్ అన్నారు. రేగిడిఉపాధి కార్యాలయంలో క్షేత్రసహాయకులు, సాంకేతిసహాయకులకుతో సమావేశం నిర్వహించారు.గ్రామసభలో ఎంపికైన పనులు పంచాయతీలోప్రతిపాదనలు తయారు చేసి మంజూరుకుపంపించాలన్నారు. వేతనదారులకు పనులుకల్పించాలని.. 90 దినాలలో ఉన్నవారికి బిల్లుచెల్లించాలన్నారు.

పేరుకే పారిశుధ్యం రోడ్ అంతా చెత్త మయం

చూచి చూడనట్టు ఉంటున్న అధికార ఘనం

విశాలాంధ్ర -పూస పాటి రేగ: స్వచ్ఛభారత్, స్వచ్ఛమైన రోడ్లు స్వచ్ఛతే మా విధానం వంటి పెద్ద పెద్ద బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీలు తీయడంతోటే స్వచ్ఛభారత్ అయిపోయింది. ఇక పరిశుభ్రత విషయానికి వస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడ రోజు చూస్తున్న కనీసం పట్టించుకోని అధికార యంత్రాంగం. మండల హెడ్ కోటర్ అయినా పూసపాటి రేగ గ్రామంలో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న రోడ్డులో ప్రతిరోజు మండలంకు సంబంధించిన ప్రతి ఆఫీస్ కు వెళ్లే అధికారులు అటు గానే వెళ్తారు కానీ అక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న చూసి ఉన్నట్టు వెళ్లిపోతారే తప్ప అధికారులు మాత్రం పట్టించుకోరు పట్టించకపోవడం సంగతి ఎలా ఉన్నా గ్రామంలో తుడుస్తున్న చెత్తంతా తీసుకొచ్చి అక్కడే పారబోస్తున్నారు. ఇంత చెత్త జాతీయ రహదారిపై చూస్తున్న ప్రజానీకం స్థానిక అధికారులను, రాజకీయ నాయకులను తిట్టుకుంటూ ఏమీ చేయలేక అక్కడ నుండి వెళ్లిపోతున్నారు ,ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రదేశాన్ని శుభ్రపరచాలని స్థానికులు కోరుకుంటున్నారు.

విద్యుత్ పొదుపు చేస్తే దేశానికి సేవ చేసినట్లే

ఇంధన పొదుపు ర్యాలీ నీ ప్రారంభించిన డిఆర్వో గణపతిరావు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: విద్యుత్ ను పొదుపు చేస్తే దేశానికి సేవచేసినట్లే నన్ని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు అన్నారు. ఇంధన వారోత్స వాల్లో భాగంగా ఎపి ఎపి డి సి.ఎల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి చేపట్టిన ర్యాలీ నీ జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన పొదుపు చేయడం ప్రతి ఇంటిలో రోజు వారి అలవాటుగా మారాలన్నారు. విద్యుత్ పొదుపు చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పరోక్షంగా సహకరించినట్లు అవుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భావి తరాల మంచి భవిష్యత్ ఇచ్చినట్లు అవుతుందన్నారు. ప్రధానంగా ఇంధన పొదుపు చేయడం విద్యార్థి దశ నుంచే నేర్పించాలని కోరారు. విద్యుత్ పొదుపు అనేది ఉద్యమంలా ఉండాలన్నారు. పొదుపు వారోత్సవాలు నిర్వహిం చడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం ఎపి ఈ పి.డి.సి.ఎల్ సూపరెండెంట్ పి.నాగేశ్వరరావు విద్యుత్ పొదుపు వారోత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు అవగాహన ర్యాలీ లు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. 20.తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా విద్యార్దులకు క్విజ్, వ్యాసరచన, వ్రక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇంధన పొదుపు చేయమనేది ప్రతి మనిషి పాటించాలన్నారు. ఏసి లు వాడటం 24.డిగ్రీలు నుంచి ఆ పైన ఉంచి వాడటం వలన పొదుపు చేయడం అవుతుందన్నారు. ర్యాలీలో విద్యుత్ శాఖ ఈ ఈ నాగిరెడ్డి కృష్ణ మూర్తి,డీ. ఈ లు,విద్యుత్ శాఖ సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు..

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి సోదరులు

విశాలాంధ్ర-బొబ్బిలి: రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే సోదరులు మండల పార్టీ అధ్యక్షుడు శంబంగి వేణు గోపాల నాయుడు అన్నారు.గురువారం మండలంలోని గోపాలరాయుడు పేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణు గోపాలనాయుడు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నేరుగా తమ పం డించిన పంటను విక్రయించేందుకు సరైన మార్గం ఆయన తెలిపారు. రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడి శ్యాంసుందర్రావు, పౌరసర ఫరాల శాఖ ఉప తాసిల్దార్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

20న గజపతినగరంలో 13 వాహనాలు వేలం

విశాలాంధ్ర-గజపతినగరం: ఈనెల 20న గజపతినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 13 వాహనాలు వేలవేయడం జరుగుతుందని గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ అప్పలనాయుడు చెప్పారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలం వేయడం జరుగుతుందని చెప్పారు. గజపతినగరం పోలీస్ స్టేషన్ కు సంబంధించి 4వాహనాలు, ఆండ్రా పోలీస్ స్టేషన్ సంబంధించి నాలుగు వాహనాలు, బోండ పల్లి పోలీస్ స్టేషన్ సంబంధించి నాలుగు వాహనాలు పెదమనాపురం పోలీస్ స్టేషన్ కి సంబంధించి ఒక వాహనం వేలం నిర్వహిస్తామని తెలిపారు. కావున ఒత్సాహికులు ఈ వేలం పాట లో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రస్థాయి జానపద నృత్యం పోటీలో మొయిద విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విజయవాడలో ఈనెల 12,13 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలో జానపద నృత్యం విభాగంలో మొయిద ఉన్నత పాఠశాల తొమ్మితరగతి విద్యార్థి పి దిలీప్ కుమార్ ద్వితీయ స్థానం సాధించారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు జానపద నృత్యం, బాలుర, బాలిక, ఏకాపాత్ర అభినయం విభాగాలలో పాల్గొనగా బాలుర విభాగంలో జానపద నృత్యంలో ద్వితీయ స్థానం సాధించారు. ఎస్ఇఆర్ టి డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా దిలీప్ కుమార్ బహుమతి అందుకున్నారు. మేథ్స్ ఉపాధ్యాయులు ఈ నృత్యానికి కొరియాగ్రాఫ్ చేశారు. దిలీప్ కుమార్ ని హెచ్ఎం మద్దిల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీ అభివృద్ధికి సర్పంచే కీలకం

ఏపీ ఎస్ఐ ఆర్డిపిఆర్ డైరెక్టర్ మురళి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: గ్రామ పంచాయతీల అభివృద్ధి లో సర్పంచ్ కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జే మురళి(రిటైర్డ్ ఐఏఎస్) తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధ వారం ఈయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి చక్కని ప్రణాళిక తయారుచేసి గ్రామ సభ ఆమోదం తప్పనిసరిగా పొందాలన్నారు. సుస్థిరాభివృద్ధి లేక్షసాధనలో భాగంగా కనీసం ప్రతి గ్రామంలో పరిశుభ్రం మరియు పచ్చదనం, నీటిసమృద్ధి , ఆరోగ్యవంతమైన గ్రామం మూడు థీమ్స్ ఉండేలా తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను, ఆమోదించబడిన ప్రణాళికలను ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ఆమోదం పొంది రాష్ట్రస్థాయిలో పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ నిర్దేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం కేటాయించబడిన నిధులను అభివృద్ధి పనులుకు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. సచివాలయ పరిధిలో నవరత్నాలు పేరిట అందజేస్తున్న నగదు వివరా లను ఆయా సర్పంచ్‌లకు నివేదికలను పంచాయితీ కార్య దర్శులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డిపిఒ నిర్మలాదేవి, డిప్యూటీ సీఈవో రాజకుమార్. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్, మాజీ జెడ్పిటిసి, మంత్రి అప్పలనాయుడు, , ఈవోపీఆర్ డి.వాణిశ్రీ, పలు గ్రామాలు సర్పంచులు, పలు శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

సీతం ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన మనో విజ్ఞాన యాత్ర బృందం

విశాలాంధ్ర -విజయ నగరంటౌన్: గాజుల రేగ పరిధిలో వున్న సీతం ఇంజ నీరింగ్ కళాశాలకు ఈ రోజు మనో విజ్ఞానయాత్ర బృందం విచ్చేసింది. ఈ మనో విజ్ఞాన యాత్ర గత నెల నవంబర్ 16న ప్రారంభోత్సవం జరిగింది.గత నెల నవంబర్ 17న అదిలాబాద్ లో యాత్ర ప్రారంభించి రోజుకో జిల్లా చొప్పున తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో సందర్శిస్తూ బుదవారం సీతం కాలేజ్ కి విచ్చేశారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రముఖ మనస్తత్వవేత్త సుధీర్ సంద్ర విద్యార్థులను ప్రేరణ కలిగించే ఉపన్యాసంతో ఉత్తేజ పరిచారు. ఈ నేపథ్యంలో సీతం మేనేజ్మెంట్ ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి. డి.వి. ఏ నాయుడు,కళాశాల హెచ్ఎం డాక్టర్ డి.వి.రామ్మూర్తి , కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి. శశి భూషణ రావు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యారు ఈ మేరకు బుధవారం ఆ విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినం దించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్లో విద్యార్థులు తమ తమ ప్రతిభను కనబరిచారు ఎం ఆర్ నగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ను నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో మండల పట్టణ లో ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ఎకరాలను ప్రయోగాలను తయారుచేసి ఎగ్జిబిషన్లో వాటి పనితనాన్ని సందర్శికులకు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యా యులకు విపులంగా వివరించారు. ఈ ఎగ్జిబిషన్లో 30 ప్రదర్శనలు చేయిగా ఐదు ఎగ్జిబిషన్లు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. బందులుప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు టిఆర్ఎస్ పాఠశాలకు ఒకటి చొప్పున జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. ఈ ప్రదర్శనలకు న్యాయనిర్ణేత్రలుగా ప్రసన్నరాణి, ప్రసాద్ వ్యవహరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు విజేతలకు ఆయా హెచ్ఎం, పాధ్యాయులు సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వై రామకృష్ణ, బెహరా సంతోష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్ఐ, సిబ్బంది



విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఎస్ఐ కె.నీలకంఠం, పోలీస్ సిబ్బంది కలిసి పూల, పండ్ల మొక్కలను బుదవారం ఉదయం నాటారు. స్టేషన్ ఆవరణను శుభ్రంచేస్తూ పచ్చ దనం పరిశు భ్రతలో భాగంగా మొక్కలునాటినట్లు ఎస్ఐ చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సాంబ, తిరుపతిరావు, రామకృష్ణ,లావణ్య, వాసు దేవరావు, పాతిమా, జయలక్ష్మి, పోలీస్, అప్పలకొండ, శంకరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలం కోన గ్రామానికి చెందిన తుడుము గౌరయ్య సువర్ణముఖి నదిలో పడి మృతి చెందాడు పోలీసుల వివరాలివి. గత కొద్దిరోజులుగా గౌరయ్య అల్లుడు సింగనా పురి తిరుపతి వద్దనే ఉంటున్నాడు. ఆయన మానసిక స్థితి బాలేక ఇటీవల ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు వెతికిన క్రమంలో బుధవారం దేవరశిర్లం సమీపంలో గల సువర్ణముఖి నదిలో మృతిదేహం లభ్యమయ్యింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి పంచనామాకు తరలించారు.

ప్రజలకు చేరువగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

విశాలాంధ్ర-బెలగాం: ప్రజలకు చేరువగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కార్యక్రమాన్ని బుధవారం పార్వతీపురం వ్యవసాయ శాఖ ఏడి కార్యాల యంలో ఏపీసీఎన్ఎఫ్, జిల్లా ప్రాజెక్టు అధికారి షణ్ముఖరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తులపై ప్రజ ల్లో అవగాహన పెంచి, వారికి అందుబాటులోకి తీసుకెళ్లగలిగితే రైతులకు ప్రోత్సాహంతో పాటు వినియోగదారులకు ఆరోగ్యం లభిస్తుందన్నారు.

గిరిజన సంక్షేమం,అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు రూరల్: గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధిం చాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు.బుధవారం మండలంలో మావుడి పంచాయతీలో కొత్తవలస,పురిగానివలస,గాదిపల్లివలస,సోమదవలస గిరిజన గ్రామాలలో మండలపార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నియోజకవర్గ ఇంఛార్జ్ సంధ్యారాణి హాజరయ్యారు. వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన విధానాలను గ్రామాలలో ర్యాలీ చేస్తూ ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమం కోసం ట్రైకార్ రుణాలు, 90% సబ్సిడీతో ఇన్నోవా కార్లు, రైతు రథాలు,కోళ్ల మరియు గొర్రెల పెంపకానికి ప్రోత్సాహకాలు అందించేవారన్నారు.వీటితో గిరిజనుల ఆర్థికస్థితి గతి మెరుగైందన్నారు. గిరిగోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్ లు,వైటిసీ లో గిరిజన గర్భిణీలకు వసతిగృహ ం,వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారు. నేడు వైకాపా పాలనలో రాక్షస రాజ్యం నడిస్తుందన్నారు. గిరిజన సంక్షేమం పూర్తిగా వైకాపా విస్మరించిందని విమర్శించారు. గిరిజనులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందన్నారు.పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులకు నష్టం చేకూరుతుందన్నారు.రైతులు ఎవరూ నష్టపోకుండా ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కరిబుగత.భాస్కరరావు, మత్స.శ్యామలరావు,అప్పికొండ యుగంధర్, అక్కాన తిరుపతి పాల్గొన్నారు.

కురుపాం నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యం

బిటి రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ భూమి పూజ

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నియోజకవర్గం లో మునుపెన్నడూ లేనంత అభివృద్ధి ఈ మూడు న్నర ఏళ్లుగా చేపట్టడం జరిగిందని... మున్ముందు మరింత అభివృద్ధి జరుగునుందని మాజీ ఉప ముఖ్యమంత్రి ,ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ ,వైసీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శతృచర్ల. పరిక్షిత్ రాజు అన్నారు. బుధవారం నూత నంగా మంజూరైన దండుసూర-పి.టి మండ బి.టి రహదారి నిర్మాణం నకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక కార్యాచరణ తో అభివృద్ధి కి శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే నీలకంఠాపురం పరిసరాల్లో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్దేశ్యం తో ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు 5కోట్ల రూపాయలు మంజూరు చేసిందని 5.6కిలోమీటర్లు బి.టి రహదారి నిర్మాణం త్వరలోనే పూర్తి చేయటం జరుగుతుందని అన్నారు. అంతేకాక జెఎన్టీయు గిరిజన ఇంజనీరింగ్ కళాశాల, ఏజెన్సీ ప్రాంతంలో ఆసుపత్రిలు, పాఠశాలలు, అంగన్వాడీ లు, పూర్ణపాడు-లాబేసు వంతెన తదితర పనులు వందల కోట్ల రూపాయల వెచ్చించి సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందనున్నాయన్నారు... గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చూసి ఓర్వలేని విపక్షాలు అక్కసుతో విమర్శలు చేస్తున్నాయన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గిరిజన పక్షపాతి గా ముద్ర వేసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో నీలకంఠ పురం సర్పంచ్ ఆరిక.మన్మధరావు ,ఎంపీపీ శెట్టి. పద్మావతి,వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, మాజీ ఎఎంసి చైర్మన్ నిమ్మల. వెంకటరావు ,జడ్పీటీసీ సుజాత ,గిరిజన ఇంజనీరింగ్ ఈఈ శాంతేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

పుష్పగుచ్చెంతో సీఎంకు స్వాగతం

విశాలాంధ్ర -పార్వతిపురం/పార్వ తీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం దాకమర్రిలో జరుగుతున్న నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పల నాయుడు ప్రథమ పుత్రుడు మణిదీప్ బాబు వివాహ మహోత్సవానికి విచ్చేసిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. జగన్మోహన్ రెడ్డి ఆత్మీయంగా ఆప్యాయతతో పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు రెండు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అయనకు ఘన స్వాగతం పలికారు.

ఆశాజనకంగా వరికి అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పాచిపెంట: మండలంలో జరుగు తున్న పంట కోత ప్రయోగాలను బట్టి వరి పంట దిగుబడులు ఈ సంవత్సరం గత సంవత్సరము కంటే కొద్దిమేర బాగున్నాయని పంట కోత ప్రయోగాల ఫలితాలను బట్టి తెలుస్తుందని వ్యవ సాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు మోసూ రులో అలజంగి గౌరమ్మ, కొల్లి రవణమ్మ క్షేత్రా లలో జరిగిన పంటకోత ప్రయోగాలను పరి శీలించగా ఒకరికి 13. 5 కేజీలు మరియొకరికి 11.25 కేజీలు వచ్చాయని మండలంలో కొన్నిచోట్ల 15 కేజీలు కూడా వచ్చిందని అనగా 23 బస్తాల నుండి 30 బస్తాల వరకు దిగుబడులు నమోదు అవుతున్నాయని గత సంవత్సరం కంటే ఒక బస్తా దిగుబడి అధికంగా వచ్చినట్లుగా పంట కోత ప్రయోగాల ఫలితాల ఆధారంగా తెలుస్తుం దని రైతులు కూడా ఇదే అభిప్రాయాలను వ్యక్తప రిచారని అన్నారు ఈ సంవత్సరం వరి పంట నాటడం కాస్త ఆలస్యం అయినప్పటికీ పురుగులు తెగుళ్ల బెడద గత ఏడాదితో పోలిస్తే తక్కువగా ఉందని రైతులు అభిప్రాయాలను వ్యక్తపరిచారు ప్రభుత్వం వరి పంటకు గ్రామం యూనిట్ గా పంటల బీమాను నిర్ధారించిందని ఈ సంవత్సరం పార్వతీపురం మన్యం జిల్లాకు ఏఐసి ఆఫ్ ఇండియా సంస్థను ఇన్సూరెన్స్ సంస్థగా గుర్తించిందని వ్యవసాయ అధికారి తెలిపారు ఈ పంట కోత ప్రయోగాలకు ఏఐసి ఆఫ్ ఇండియా సూపర్వైజర్ జగదీష్ మరియు విఏఏ బాలకృష్ణ పాల్గొన్నారు.

108 ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: వైద్య, ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న 108 ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లింపు చేయాలని 108ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు జి.అప్పల సూరి డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న 108 సర్వీసు ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని,నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఏజెన్సీకిచ్చిన, ప్రభుత్వ ఆదేశాలతో ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్న 108 ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న 108 సర్వీసెస్ ఉద్యోగులు ప్రమాదమైన ఫోనురాగానే పరిగెత్తి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న 108 ఉద్యోగులకు రెండునెలల జీతాలు రాలేదని తెలిపారు.108 సర్వీసులను ప్రైవేట్ ఏజెన్సీకి ఇవ్వడంమానేసి ప్రభుత్వమే స్వయంగా నడపాలని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానమైన 108 ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మన్యంలో ఇదేమి కర్మ మన రాష్టానికి టిడిపి ఇన్‌ఛార్జ్ నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : సీతంపేట మండలం కిల్లాడ పంచాయతీ దంజుపాయి, చింతమానుగూడ, అప్పన్న గూడ గ్రామాల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇదేమి కర్మ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనే నినాదంతో పాలకొండ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ జయకృష్ణ అవగాహన ప్రజలకు కల్పించారు. ఈ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి అన్యాయాలు, అక్రమాలను ఎండగడుతూ,పేదలకు అవసరమైన నిత్యవసర సరుకులు పెరుగుదల, వ్యాపారులకు జీఎస్టీ వాత, ఇసుక కొరత వలన పేదల ఎవరు ఇల్లు నిర్మించుకోలేకపోతున్నారని గ్రామాల్లో ఉపాధి లేక పేద వారందరూ వలసలు తరలిపోతున్నారని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడి పై పెను భారం మోపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సవర తోట ముఖలింగం, చంద్రావు, సువర్ణ, సుబ్బారావు, సోమేశ్, ప్రకాష్ స పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం : ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర-కొమరాడ: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఐటిడిఏ పిఓ విష్ణు చరణ్ అన్నారు. బుధవారం గంగ రేకు వలస రైతు భరోసా కేంద్రాన్ని దాన్ని కొనుగోలు కేంద్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దాన్ని కొనుగోలు మండలంలో ఏవిధంగా జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంకర్ రావు ను అడిగి తెలుసుకున్నారు. రైతులు యొక్క ధాన్యాన్ని త్యామశాతం పరిశీలించిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. మండలాలకి 15000 ఖాళీ బస్తాలు కావలసినప్పటికీ 9000 మాత్రమే అందుబాటులో ఉండడంతో రైతులు కొంతమేర ఇబ్బంది పడుతున్నట్లు పిఓ దృష్టికి తీసుకువెళ్లారు. మెరిని అవసరమైన కాళీ బస్తాలను ఇప్పటికే ఇండెంట్ పెట్టమని ఏవో తెలిపారు. దానిని కనుగోల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. దాన్ని కొనుగోలు లో భాగంగా ట్రక్ సీట్ తీసిన 21 రోజులకే రైతులు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. రైతులు ప్రభుత్వం ఆర్థిక ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్ని కొనుగోలు చేస్తుందని అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిఓ కోరారు. ముఖ్యంగా రైతులు దళారుల మాటలన్నీ మోసపోయి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని కోరారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని పీవో తెలిపారు. దీంతోపాటు వ్యవసాయ సహాయక సహాయకులు రైతులు హాజరయ్యారు.

మామిడిపల్లి విఆర్ఓ సంతోష్ ఆత్మహత్య

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : మామిడిపల్లి విఆర్ఓ సంతోష్ మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పంచాయితీ ప్రజలతో పాటు రెవెన్యూ అధికారులు, స్నేహితులు తుళ్ళిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే మక్కువ మండలం కొండ బుచ్చంపేటకు చెందిన సంతోష్ గత కొన్నేళ్లుగా సాలూరు మండలం మామిడిపల్లి వీఆర్వోగా విధులను నిర్వహిస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం మామిడిపల్లి-బాగువలస రహదారిలో అన్నం రాజు వలస పంచాయితీకి చెందిన అంటివలస గ్రామం సమీపంలో ఉన్న మామిడి తోటలో చెట్టుకి ఉరివేసుకొని ఉండటాన్ని చూసిన కొందరు మామిడిపల్లి గ్రామ పెద్దలకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ కార్యాలయం, సచివాలయ సిబ్బంది సంఘటనా స్థలానికి విచ్చేసి పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ ప్రయోగ మూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం చెట్టుకి వేలాడుతున్న మృతదేహాన్ని కిందకి దించి పంచనామ జరిపించి, పోస్టుమార్టం నిమిత్తం సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగనన్న చిత్రపటానికి ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది పాలాభిషేకం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సూపర్ వైజర్లు, సిబ్బందికి ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు ఇటీవల పెంచడంపై హర్షం వ్యక్తంచేస్తూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన చిత్ర పటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డేటి సూరి అప్పారావు, వాకాడ వెంకటరమణ, మోపాడ నాయుడు, ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న పలువురు సూపర్ వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

స్కూల్ స్థాయి లెవెల్ రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-గరివిడి: కాపుసంభం గ్రామ పంచాయతీలో బుధవారం డిస్ట్రిక్ట్ లెవెల్ రోప్ స్కిప్పింగ్ స్కూల్ లెవెల్‌లో సెలక్షన్ కాపుసంభం హైస్కూల్ లో జరిగాయి, ఈ కార్యక్రమం కాపుసంభం సర్పంచ్ లెంక సుశీల ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో లెంక శ్రీరాములు, ఎంపీటీసీ సంజీవరావు, హైస్కూల్ హెడమాస్టర్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వైస్ సర్పంచ్ కృష్ణస్వామి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలిసిన అవనాపు విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవనాపు విక్రమ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం దాకమర్రిలో జరుగుతున్న నెల్లిమర్ల శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడుప్రథమపుత్రుడు మణిదీప్ బాబు వివాహ మహోత్సవానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ని విక్రమ్ కలిశారు జగన్మోహన్ రెడ్డి ఆత్మీయంగా ఆప్యాయతతో పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

జేపీఎల్ క్రికెట్ టోర్నీ తరపున మంత్రి రోజాకు అభినందనలు

జ్ఞాపికను అందజేసిన డీసీఎంఎస్ చైర్ పర్సన్ డా.భావన దంపతులు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: జగనన్న ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక, క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి ఆర్కే రోజా జగనన్న ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులకు ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖమంత్రి ఆర్కే రోజా అభినందనలు తెలియజేశారు. బుధవారం ఉదయం విశాఖలో ఆమెను కలిసిన విక్రమ్ దంపతులు జెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ తరపున సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ యువతలో దాగివున్న ప్రతిభను పెంపొందిస్తూ క్రీడలకు ప్రాధాన్యతిస్తున్నారని ఎన్నడూ లేని విధంగా క్రీడా పోటీలు రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు.

సచివాలయ సర్వీసులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-రేగిడి: సచివాలయ సర్వీసులపై ప్రజలకు అవగాహనకల్పించాలని ఎంపీడీవో గన్నవరపు కాశీ విశ్వనాధరావుఅన్నారు. రేగిడి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పలురకాల సమస్యలు, విద్యార్థులతో పత్రాలు, రెవిన్యూకిసంబంధించి అన్ని రకాల సర్వీసులు, సచివాలయాల్లోనేకార్యకలాపాలు జరపాలన్నారు. పిఓపిఆర్డినాగభూషణరావు, జూనియర్ అసిస్టెంట్ గోవిందరావు ఉన్నారు.

అన్యథా భావించొద్దు .... మేమూ... రామకృష్ణ నాయుడు బాటలోనే...

విశాలాంధ్ర-రేగిడి : కొన్ని అనివార్య కారణాలవల్ల ఇంతవరకు మిమ్మల్ని కలవలేకపోయాం.. మేము మి బాటలోనే ఉంటాం.. అన్యధా భావించొద్దు .. అంటూ వావిలిపల్లి నాగభూషణరావు, కొమ్ము శ్రీరాములు ఇద్దరు కలిసి బుధవారం మాజీ ఎంపీపీ కిమిడి రామకృష్ణ నాయుడు తో అన్నారు. ముందుగా మాజీ ఎంపీపీ రామకృష్ణం నాయుడు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అ తరువాత తెలుగుదేశం పార్టీ రేగిడి మండలంలో చేపడుతున్న కార్యక్రమాలు, అలాగే గ్రామాల్లో టిడిపి పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయ అక్రమాలు గురించి ఆయనకు వివరించారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు పటుత్వం పై రామకృష్ణం నాయుడు వారిద్దరినీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ బూరాడ, తాటిపాడు గ్రామాలు ప్రజలు కిమిడి కుటుంబీకులతో ప్రత్యేక అనుబంధం ఉందని, మొదటినుండి ఆ రెండు గ్రామాలు తెలుగుదేశం కంచు కోటగా పేరు ఉందన్నారు . రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయలన్నారు. రేగిడి మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు వావిలపల్లి నాగభూషణరావు ముందుండి నడిపించాలని రామకృష్ణ నాయుడు అనడం విశేషం

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-గజపతినగరం : జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు మరుపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపల్ జి. ఈశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు అంశాల్లో మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. హెల్త్ అండ్ హైజిన్ భాగంలో ఆరోగ్య పరిరక్షణ అనే అంశంలో తొమ్మిదో తరగతి విద్యార్థినిలు తపస్విని షర్మిల నాయుడు సాఫ్ట్వేర్ అండ్ యాడ్స్ సోషల్ నెట్వర్క్ యాక్ష అనే అంశంలో 9వ తరగతి విద్యార్థులు ఆకాష్ దినేష్ గణిత మోడల్ తుది నుండి త్రీ డి అనే అంశంలో పదవ తరగతి విద్యార్థులు మల్లికార్జున్ నాయుడు ఉదయ్ సాయిలు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని చెప్పారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులతో పాటు గైడ్ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ ఈశ్వరరావు అభినందించారు. అదేవిధంగా సైన్స్ ఫెయిర్ల పాల్గొన్న వారందరినీ అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేము వేగులం కాదు ప్రజాసేవకులం : వాలంటీర్ల ర్యాలీ

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ఉన్నటువంటి వాలంటరీలందరూ ఓ పత్రికలో వచ్చిన వార్తపై మండిపడ్డారు. మేం వేగులం కాదు.. ప్రజాసేవకులమంటూ నినదించారు. రామోజీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.బొబ్బిలి పట్టణం హైవే రోడ్ లో ర్యాలీ చేస్తూ కాంప్లెక్స్ ఆవరణంలో రామోజీ డౌన్ డౌన్ అంటూ వార్తను దహనం చేశారు.

బహిరంగ మలవిసర్జన చేస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపల్ రోడ్డు పైన కాలువలలోన వ్యక్తులవిడిగా మలవిసర్జన చేస్తే అటువంటి వ్యక్తుల పైన కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ యస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు మరియు వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో గొల్లపల్లి పరిధిలోగల హరిజన వీధి, మండా వీధి, ఫ్యాక్టరీ రోడ్డు మరియు కురాకుల వీధులలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ పరిశీలించారు, కమ్యూనిటీ టాయిలెట్ ను పరిశీలించి బహిరంగ మలవిసర్జన చేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు, కాలువలను, కల్వర్టులను పరిశీలించి వీధి దీపములు వెలుగుతున్నదీ, లేనిదీ కుళాయిలు వస్తున్నదీ, లేనిది అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా పారిశుధ్య కార్మికులు విధులకు గైరుహాజరు అయినట్లుగా గుర్తించి వారిని తాత్కాలికంగా విధులు నుండి నిలుపుచేయాలని ఆదేశించారు.

ఎంపిపి స్కూల్ ను ఎంఈఓ త్రినాధ్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గొలుగువలస ఎంపిపి స్కూల్ ను ఎంఈఓ జే తిర్నాథ బుదవారం పరిశీలించారు. కార్యక్రమంలో జగనన్న గోరుముద్ద ఇంప్లిమెం టేషన్ ను, ఆహార నాణ్యతను, మరుగు దొడ్లను పరిశీలించారు. రికార్డ్ లను విద్యార్థుల యొక్క అకాడమిక్ లెవెల్స్‌ను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద న్యూ మెను ఇంప్లిమెంటేషన్ ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

నల్ల ఇసుకను మింగేస్తున్న ఇసుకాసురులు !

విశాలాంధ్ర-భోగాపురం :ఉత్తరాంధ్ర కోస్తా తీరంలో మాత్రమే దొరికే అత్యంత విలువైన ఖనిజాలు ఉన్న సముద్రపు నల్ల ఇసుకను ఇసుక బకాసురులు దొంగిలిస్తూనే ఉన్నారు. మండలంలోని రెడ్డి కంచేరు గ్రామంలో సముద్రపు నల్ల ఇసుక తో నిండిన తెలంగాణకు చెందిన టీఎస్05యుబి 1766 అను నెంబర్ గల లారీ మరమ్మతులకు గురై ఆగిపోవడంతో ఆ లారీని అక్కడే వదిలేసి ఇసుక దొంగలు పరారయ్యారు. రోడ్డు మీద ఆగి ఉన్న లారీని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో ఈ వ్యవహారం బయట పడింది. సముద్ర తీరంలో రాత్రిపూట స్థానిక నాయకుల సహాయంతో ఇసుకను తవ్వి తీసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. వ్యవహారం చాలా కాలంగా జరుగుతున్నదని కొంతకాలం కిందట పోలీసులు ఇసుక లారీలను పట్టుకొని కేసులు నమోదు చేశారని, అయినా అక్రమ దందా స్థానిక నాయకులు అండదండలతో యదేచ్ఛగా జరుగుతుందని స్థానికులు అంటున్నారు. పూర్తిగా ఇసుక రవాణా అరికట్టే చర్యలేవి అధికారులు తీసుకోవడం లేదని అందువల్ల అత్యంత విలువైన ఖనిజ సంపద తరలిపోతుందని, దీనిపై పూర్తిగా విచారణ జరిపి అసలు దొంగలెవరు? స్థానికంగా ఎవరు సహాయం చేస్తున్నారు? వీరికి సహకరిస్తున్న అధికారులెవ్వరు ? మండల స్థాయి అధికారులకు ఇప్పటి వరకు ఎందుకు స్పందించటంలేదు ? ఇప్పటివరకు ఎంత కనీసంపద తరలించుకుపోయారో తెలియాలంటే సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని స్థానికులు అంటున్నారు. ఇంత కాలంగా ఇసుకను దోగిలిస్తుంటే గ్రామా సచివా లయాలలో పనిచేస్తున్న సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది ఏమి చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధ్యతగా ఈ దొంగ ఇసుక దొంగల రాకెట్ ను చేదించాలని కోరుతున్నారు.

పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంప్రారంభం

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలం వెదుల్లవలస గ్రామంలో పిఎసిఎస్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైఎస్సార్ పార్టీ నాయకులు ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జడ్పిటిసి వాకాడ శ్రీనివాసురావు, మీసాల విశ్వేశ్వరరావు వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, సర్పంచ్ గుడివాడ తమ్మీ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు యార్ల అప్పారావు బుదవారం ఉదయం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గారివిడి లో మండలం ఉన్న మూడు సొసైటీలు, రైతు భరోసా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని రైతు పండిం చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నా మని రైతులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా ట్రాన్స్పోర్ట్, హమాలీ చార్జ్ లు, గొనె సంచులు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు ధాన్యం అమ్మాలని, మధ్యలో ఎటువంటి దళారీ వ్యవస్థ ఉండకూడదని ప్రభుత్వం ఆలోచనని తెలిపారు. మీ సమక్షంలో మీ గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు లేక మధ్యవర్తులు లేక మిల్లర్ చేతిలో మన రైతన్నలు నష్టపోకూడదు ఎటువంటి మోసాలకు తావు ఉండకూడదని, రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా కూడా పనిచేస్తాయి ఈ కేంద్రంలో కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చును కనీస మద్దతు ధర సాధారణ రకం రూ 2040 ఏ గ్రేడ్ రకం రూ 2060/ 100 కేజీలకు కొనుగోలు చేస్తారు, ఒకవేళ రైతే గోని సంచులు గాని హమాలీలు గాని రవాణా ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ము సహా 21 రోజుల్లో చెల్లించబడుతుంది. పై సేవలకు ప్రభుత్వం చెల్లించే సొమ్ము వివరాలు మీ రైతు భరోసా కేంద్రంలలో తెలుసుకోనవచ్చుని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్సార్ పార్టీ నాయకులు కొనిసి కృష్ణం నాయుడు, పిఏసిఎస్ సెక్రటరీ రమణ,ఏఎంసి డైరెక్టర్ బార్నాల సూర్యనారాయణ, మన్నెపురి ఈశ్వరరావు,నెమ్మది రాము నాయుడు,నెమ్మది జగదీశ్వరి రావు,మన్నేపురి శ్రవణ్ కుమార్,మన్నేపూరి తవుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు వేలం

విశాలాంధ్ర-రామభద్రపురం : వివిధ కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తున్నామని స్థానిక ఎస్‌ఐ సురేంద్రనాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సారా, గంజాయి, కైని గుట్క, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి శైలజ రాణి ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో వేలం నిర్వహిస్తున్నామని తెలిపారు. టీవీఎస్ %ఇశ్రీ% 2 ఆటో1 ద్విచక్ర వాహనాలు 6 వేలం వేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు ఈ నెల20వ తేదీ ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ కి రావాలని తెలిపారు.

పెదమేడపల్లి లో మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-వెంటాడ: మండలంలోని పెదనాడ పల్లి గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం స్కీమ్ ఆధ్వర్యంలో చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లపేట పీహెచ్ సి వైద్యాధికారిని సంజన మాట్లాడుతూ గ్రామంలో 104 వైద్య సేవలతో పాటు ఇటువంటి మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అందించు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 140 మంది ప్రజలు వైద్య సేవలను పొందుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఉదయ్, లింక్ వర్కర్ సత్యవతి ,ఏ ఎన్ ఎం లు పి రామయమ్మ, ఎస్ ఝాన్సీ, ఎం ఎల్ హెచ్ పి డి విజయ, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించాలని ఎంపీడీఓ ఎ గిరిబాల అన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికపై నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ శిక్షణలో తర్ఫీదు ఇచ్చిన విధంగా గ్రామాల అభివృద్ధి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఓ కృష్ణారావు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సీసీలు, వీఓఏలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు గోతులను పూడ్చి మానవత్వం చాటుకున్న ఎస్.కోట పోలీసులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట విశాఖ-అరకు ప్రధాన రహదారిలో బస్సులు, ఇతర వాహనాలు వెళ్లలేని విధంగా ఏర్పడ్డ భారీ గోతిని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సింహాద్రి నాయుడు నేతృత్వంలో ఎస్.ఐ లోవరాజు, పోలీసులు రాతిబుగ్గిని తెప్పించి బుధవారం సాయంత్రం తాత్కాలికంగా రోడ్డు గోతిని పూడ్చివేయించారు. ఇదే ప్రధాన రోడ్డులో రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాలు కారణంగా ఏర్పడ్డ గోతులను పూడ్చి వేసే విధంగా చర్యలు తీసుకుంటామని సీఐ సింహాద్రినాయుడు స్పష్టం చేశారు. స్వంత ఖర్చుతో ఎస్.కోట పోలీసులు మానవత్వంతో చేసిన సేవా కార్యక్రమాన్ని పలువురు వాహన చోదకులు అభినందించారు.

మన రాష్ట్రానికి పట్టిన కర్మ జగన్..

గజపతినగరం నియోజకవర్గ ఇంచార్జి కొండపల్లి అప్పలనాయుడు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : రాష్ట్రంలో మోస పూరిత మాటలతో ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని గజపతినగరం నియోజకవర్గ ఇన్చార్జి కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి బుధవారం దత్తి గ్రామంలోని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేస్తే మన కష్టాలు తీరుతాయి అన్నారు తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అందులో భాగంగా సుమారు 60 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి మోహన్ రావు, బొండపల్లి మండలం మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పూల్‌బాగ్ లో అంగన్వాడి భవనానికి మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం పూల్ బాగ్ కాలనీ వల్లభాయ్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్న భవనాన్ని బాగు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర రావు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు కామేశ్వరి కోరారు. భవనాన్ని బాగు చేయాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాన్ని వల్లభాయ్ పాఠశాల భవనంలో గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నామని, భవనం పాడైపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల క్రితం ద్వారబంధం పడిపోవడంతో అంగన్వాడీ కార్యకర్త తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. పిల్లలపై భవనం పెచ్చులు పడితే పిల్లల ప్రాణాలకు ముప్పు ఉంటుందని, భవనం మార్చాలని ఐసిడిఎస్ సిడిపిఓను కోరగా సంబంధం లేదంటున్నారని చెప్పారు. భవనం బాగు చేయాలని కమిషనర్ ను కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ తక్కువ ఖర్చు అయితే భవనం బాగు చేస్తామని లేదంటే భవనం ఖాళీ చేపిస్తామన్నారు.

ఊహ మహంతికి అంతర్జాతీయ అవార్డు

విశాలాంధ్ర-దత్తిరాజేరు :ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత 30 ఏళ్లుగా ఎన్నో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ ఊహా మహంతికి మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు విశాఖపట్నం లో గవర్నర్ క్యాంప్ ఆఫీసులో బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మికుల ఉద్యోగ భవిష్యత్తుకు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అనేక సామాజిక రుగ్మతలపై చేస్తున్న అవగాహన కార్యక్రమాలకు గుర్తింపుగా బుధవారం ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ పురస్కారాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనుల సేవ దైవ సేవతో సమానమని సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సంస్థ కార్యక్రమాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత ఊహ మహంతి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు తనకు రావడం గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సురేష్ మహంతి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అధ్యక్షులు ఆర్ రవికుమార్, వర్ధన్ మహంతి, సుధా మహంతి పాల్గొన్నారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

సోషల్ ఆడిట్ సభ్యులకు జెడ్పీటీసీ సరయు సూచన

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందాలని. అనర్హుల కు ఈపథకాలను చేరకుండా పర్యవేక్షణ చేయాల్సి బాధ్యత క్షేత్ర స్థాయిలో సిబ్బందిపై ఉందని జెడ్పిటిసి గొర్లె సరయు అన్నారు. బుధవారం మండలంలోని ఉపాధి హామీ పథకానికి సంభందించి సామాజిక తనిఖీ బృందం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పిటిసి గొర్లె సరయు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సభ్యులనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలలో ఉపాధి పథకంలో జరిగిన గృహ నిర్మాణాలు, రహదారి, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనులు,చెరువులు తవ్వకాలు వంటి వాటితో పాటు గ్రామాలలో పించన్ల పంపిణీపై కూడా తనిఖీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. సామాజిక తనిఖీ బృంద సభ్యులు ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. ఎంపిడివో ఎం.సతీష్ మాట్లాడుతూ గ్రామాలలో తనిఖీబృందం పర్యటించే సమయంలో వారికి పూర్తిసహకారం అందించాలని సచివాలయాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇవోపిఆర్డి వై.లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ రొంగలి ఝాన్సీ, ఉపాధి ఎపివోలు శేఖర్, కిరణ్మయి, సామిజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి, డిఆర్పిలు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, ఉపాధి ఫీల్డు సహాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం కలవరాయి గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొత్స నటరాజ్, ఎంపీటీసీ పాటూరు సింహాచలం,తహసిల్దార్ నమ్మి రాజారావు అగ్రికల్చర్ ఏడిఏ మజ్జి శ్యాంసుందర్రావు, పౌరసరఫరాల శాఖ ఉపతహసిల్దార్ సాయికృష్ణ, మాజీ సర్పంచ్ బొత్స విశ్వనాథం,వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువు

విజయనగరం పార్లమెంటరీ టిడిపి మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని విజయనగరం పార్లమెంటరీ టిడిపి మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం, గరికిపేట, పూతికపేట గ్రామాలలో బుధవారం మాటా-మంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనజాక్షికి మహిళలు పలు సమస్యలు విన్నవించారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, హత్యాచారాలు పెచ్చు మీరాయని వనజాక్షి చెప్పారు. అలాగే అర్హుల సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మహిళ నాయకులు చిల్ల పద్మ, లెంక హైమావతి, కోట్ల సునీత, చీకటి సుహాసిని పాల్గొన్నారు.

హెచ్ బీ ఎల్ ఆక్రమణ నిజమే అని తేల్చిన సర్వే సిబ్బంది

విశాలాంధ్ర -మెంటాడ పాటి రేగ:మండలంలోని హైదరాబాద్ బ్యాటరీస్ తయారీ పరిశ్రమ భూమిని ఆక్రమించుకోవడం నిజమేనని మండల సర్వే అధికారులు నిర్ధారించారు సర్వేనెంబర్ 144 /1 లో ఒకటి విస్తీర్ణం సుమారుగా 2.48 సెంట్లు భూమిని పరిశ్రమ ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రయత్నిస్తుండగా స్థానిక కందివలస ప్రజలు తాసిల్దార్ ఆఫీస్ కి ఫిర్యాదు అందించారు సర్వే నిర్వహించిన అధికారులు గడ్డ పోరంబోకు భూమిని హెచ్ బీ ఎల్ పరిశ్రమ ఆధీనంలో ఉందని చర్యలు తీసుకుంటామని చెప్పారు

లింగ వివక్షను విడనాడాలి : ఈఓపీఆర్డీ శ్రీనివాస్

విశాలాంధ్ర-శృం గవరపు కోట : లింగ వివక్షను విడనాడాలని ఈఓపీఆర్డీ బి.శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఎస్.కోట ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం లింగ వివక్షతపై ప్రతిజ్ఞ, మానవహారం, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ శ్రీనివాస్, సీడీపీఓ ఉమ, వెలుగు ఏపీఎం సురేష్ కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. మనం జండర్ అంటే లింగ వివక్షతకు పర్యాయ పదంగా వాడుతుంటామని, కాని జండర్ అంటే స్త్రీ పురుషులకు సంబంధించిన లక్షణము, ప్రవర్తనా పద్ధతులు, వారి పాత్రలను సూచిస్తుందన్నారు. ఒక ఫ్రెంచ్ రచయిత చెప్పినట్టు ఒక దేశ పరిస్థితిని, అభివృద్ధిని సమీక్షించాలంటే ఆ దేశంలోని స్త్రీ పరిస్థితిని సమీక్షించాలి. ఈ లింగ వివక్ష అనేది నేటి సమాజంలో ఒక ప్రధాన సమస్య. ఇది అనాది కాలం నుండి కొనసాగున్న దురాచారమని స్పష్టం చేశారు. ఆధునిక సమాజంలో లింగ వివక్షకు కాలం చెల్లిందని, అందరూ ఒకరికొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగుదామని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేయండి

ఎంపిడివో శంకరరావు, ప్రత్యేక పంచాయతీల శిక్షణాధికారి త్రినాద్

విశాలాంధ్ర-వంగర: గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎంపిడివో బి.హెచ్ శంకరరావు ప్రత్యేక పంచాయతీల శిక్షణా ధికారి ఎల్ త్రినాద్ లుసూచించారు.బుధవారం నాడు వంగర మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ లకు ప్రణాళికలు శిక్షణా కార్యక్రమం సునిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక2023-24వ సంవత్సరానికి తయారుచేయడానికిఈ రోజు టీఓటీ శిక్షణా కార్యక్రమంను చేపట్టారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలే ముఖ్యమని వారన్నారు.న్నారు. కార్యదర్శులకు, సచివాల య డిజిటల్ సహాయకులు, గ్రామ పంచాయతీల సెక్రటరీలు విఆర్ వో లు,డిజిటల్ అస్సిటెంట్లు,మండల లెవెల్ అధికారులు తదితరులకు శిక్షణాతరగతులనునిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు.పంచాయతీ సర్పంచులు అధ్యక్షతన గ్రామానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసి మండల పరిషత్ కార్యాల యానికి అందజేస్తే వీటిని జిల్లా పరిషత్ కార్యాలయానికి పంపించ నున్నట్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపీ సురేష్ ,జేడీపీటీసీ ప్రతినిధి కె.సుదర్శన రావు వారికీ సూచించారు.ప్రతీ గ్రామ పంచాయతీకి అవసరమైనటు వంటి పనులను గుర్తించి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు.

సుస్థిరాభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి ప్రస్తుతం మనకు ఉన్న పథకాలు నవరత్నాలు, ఉపాధి హామీ పథకం, నాడు నేడు, జలజీవన్ మిషన్, విద్య వైద్య రంగాలకు సంబంధించిన పథకాల ద్వారా సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అందుకు తగ్గ ప్రణాళిక వేసుకొని గ్రామ పంచాయతీల సంబంధించిన పథకాల ద్వారా సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అందుకు తగ్గ ప్రణాళిక వేసుకొని గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవాలని చెప్పారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి మాట్లాడుతూ మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో వైఎస్సార్ క్రాంతి పథకం, ఉపాధి హామీ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, నీటి సరఫరా తదితర శాఖలు కూడా తమ కార్యాచరణ ప్రణాళికలను మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో సమ్మిళితం చేసి సంబంధిత ప్రజలకు గరిష్ఠ ప్రయోజనాలు కలిగేటట్లు చేయాలని సూచించారు. మండలంలో ప్రతీ గ్రామానికిఇంటింటి కుళాయిలు ఏర్పాటుకు అవసరమైన నిధులు 15 కోట్లరూపాయలు ముందుగామంజూరైనట్లు వివరించారు. వాటితో పనులుదాదాపుపూర్తి యినట్లు తెలియజేశారు.ఇంకనూ ఇంటింటికి కుళాయి లు లేనటువంటి గ్రామాలకు అవసరమైన నిధులు మంజూరు కనున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధికి శిక్షణా అధికారులు టి.భాస్కరరావు, కె.ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుస్మితా దయానా,సి.హెచ్ వో చొక్కాపు రామారావు,డిటి సుందరరావుఏ పి ఎం ఎం.చక్ర పాణి, ఏపీ వోఎస్.సంగన్నాయుడు,అస్సిటెంట్లు ఇంజినీర్లు ఆర్ డబ్ల్యూ ఎస్,పి ఆర్,జెడ్పీ పంచయాయితీ సెక్రటరీ లు వి ఆర్వోలు,డిజిటల్అస్సిటెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపు చేద్దాం ...భావితరాలకు అందిద్దాం

మున్సిపల్ చైర్ పర్సన్ గౌరీశ్వరి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్ : నీటిని వృధా చేయకుండా పొదుపు చేసి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి అన్నారు. బుధవారంయూనిసెఫ్ సార్ట్స్ .ఏఐఐబి. సంస్థల భాగస్వామ్యంతో నీడ్ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆధారిత పట్టణ వాస్ సేవలపై యు ఎల్ బి. అధికారులు.ఎన్నికైన సభ్యులు, వివిధ సంఘం ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మాన వాలి మనుగడకు ఆరోగ్యమైన వాతావరణం ఎంతో అవసరం అన్నారు .అలాంటి వాతావరణానికి అవసరమయ్యే సహజ వనరుల్లో ఒకటైన నీటిని మనమే కలుషితం చేసుకొని ఆ కలుషితనీటినితాగిఅనేకరోగాలబారినపడుతున్నామన్నారు. నీటిని వృధాచేయకూడదని నీటియొక్క ప్రాముఖ్యతను గురించి మన భావితరలావారికి తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు .ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, చెత్తను పారవేసే విధానాలను గురించి అందరికీ తెలియజేయాలన్నారు. కానీ మన మున్సిపాలిటీలో ప్రతిరోజు మన మున్సిపల్ కార్మికులతో చెత్త సేకరించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రజలనుండి సేకరించిన తడి,పొడి చెత్తల్లో పొడిచెత్తను ఇటుకల తయారీలోనూ ,పొడిచెత్తను ఎరువు తయారీకీ ఉపయోగిస్తున్నట్లు తెలియజేసారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమం అమలులో మరియు కార్యక్రమ నిర్వహణలో ప్రజలు, వివిధ సంఘాల సభ్యులు భాగస్వాములై పార్వతీపురం పట్టణ సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాబోయే మూడు నెలల్లో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతస్థాయిలో చేపట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. అదే విదంగా నీరు,పారిశు ధ్యం పరిశుభ్రతలపై ప్రజలలో అవగాహన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పౌర సమాజానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామర్థ్య పెరుగుదలకు కృషి చేస్తున్న యూనిసెఫ్, సార్ట్స్.ఏ ఐఐబి. సంస్థలకు స్థానికంగా సహకరిస్తున్న నీడ్. స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రి వేణుగోపాలరావుకు ప్రత్యేక మైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మరింత ఎక్కువమంది ప్రజలకు చేరేలా భవిష్యత్తులో మరింత విస్తృత ప్రచారం చేయాలని నీడ్ సంస్థను ఆయన ఈ సందర్భంగా కోరారు. నీడ్ సంస్థ. డైరెక్టర్ పి వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నీటిని వృధా కాకుండా పొదుపుగా వాడాలని. మరియు ప్రతి ఒక్కరూ ప్రతి గంటకు ఒకసారి చేతులు శుభ్రం చేసుకోవడం. వల్ల కరోనా వంటి వ్యాధులను దూరం చేయవచ్చునని. కరోనా టైంలో ప్రతి ఒక్కరు కూడా వ్యాధి సోకన పిల్లలును. తల్లిదండ్రులు చూడటానికి అలాగే తల్లిదండ్రులను వ్యాధి సోకితే పిల్లలు కూడా దగ్గరికి వెళ్లడానికి వైపడే పరిస్థితిలో మనందరం చూసామని మరల ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా మనందరం కూడా . హ్యాండ్ వాష్ చేసుకుని. మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాస్కులు ధరించాలని తద్వారా కరోనా మరియు అంటు వ్యాధులు నుండి రక్షించుకోవచ్చని. మరియు ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి చెత్తను విభజించాలని తడి చెత్తను ఎరువుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించి ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిగా నిలిపివేయాలని, ఈ కవర్లో పడేసే కూరగాయలు వంటి వ్యర్థాలను తిన్న ఆవులలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి స్కూల్ పిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భావి తరాలకు మంచి పునాది వేయాలని అయన ఈ సందర్భంగా తెలియజేశారు. యూనిసెఫ్. ఏఐఐబి. కెపాసిటీ. సంస్థల బిల్డింగ్ రీజనల్ కోఆర్డినేటర్. ప్రతినిధి. చంద్రకళ, మాట్లాడుతూ యూనిసెఫ్ సంస్థ బాలలు మరియు మహిళల అభివృద్ధి కోసం 192 దేశాలలో పనిచేస్తుందని, పౌష్టికాహారం, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మరియు ఆరోగ్యం రంగాలలో ప్రజలలో అవగాహన, శిక్షణ, సామర్ధ్యాలను పెంపొందించుటకు కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఏఐఐబి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణ మెరుగుదల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వాష్ ప్రాజెక్టులోని భాగస్వామ్యులైన 50 మున్సిపాలిటీలోని ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పౌర సమాజ సభ్యులకు అవగాహన, సామర్థ్యం పెంపుదల అంశాలపై కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ మనేజర్ రూబెన్, అర్బన్ ఇంచార్జ్ పి.డి. విజయ గౌరి ,మోప్మా సి.ఎమ్.ఎం విజయ కుమార్. ఆరోగ్య సిబ్బంది ,ఇంజనీరింగ్ శాఖ అధికారులు, వాష్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ బి.లక్ష్మీ, నీడ్ సంస్థ సిబ్బంది. ఉమామహేశ్వరరావు, మహేష్, తిరుపతి, బి.రత్నం, అంగన్వాడీ సూపర్ వైజర్స్ ,టీచర్లు వివిధ సంస్థల ప్రతినిధులు, మహిళలు, సి.బి.ఓస్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ అధ్యక్షతన జిల్లాలో ఉన్న అన్ని మండలాల కు చెందిన ప్రతినిధులతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఈ ప్రతినిధులకు సంబంధించి అంగన్వాడి, ఆశ, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం, మధ్యాహ్న భోజనం, ఆటో, రైస్ మిల్ కలాస , వి ఆర్ ఎ, భవన పారిశుధ్యం ఆర్టీసీ షాప్ ఎంప్లాయిస్ రైస్ మిల్ కార్మికులు విధ రంగాల నాయకులు, సంఘాల నాయకులు లతో ప్రతినిధుల సభ జరిగింది. ఈ ప్రతినిధుల సభకు గాను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు, సుబ్బరావమ్మ లు మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లా ఉద్యమాల జిల్లాగా పేరుగాంచిందని, పోరాటాలకు పుట్టినిల్లని ఈ ప్రాంతంలో సిఐటియు 10వ జిల్లా మహాసభలు జరగడం చాలా శుభ పరిణామం అని ఈ జిల్లాలో అనేక పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక హక్కులను హరించేందుకు వ్యతిరేకంగా పలు చట్టాలను తీసుకువచ్చి కార్మికులను అనగదొక్కి, అన్యాయం చేస్తున్నారని. అలాగే ఈరోజు ప్రభుత్వ సంవత్సర అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ బిఎస్ఎన్ఎల్ రైల్వే ఎయిర్పోర్ట్స్ ఎల్ఐసి వంటి సమస్యలను ప్రైవేటుపరం చేయడానికి కోరుకుంటున్నాయని ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే పరిస్థితి కనిపిస్తుందని ఇలాంటి సందర్భంలో ప్రైవేటుపరం వ్యతిరేకంగానూ కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేస్తే కార్మికులను నిర్బంధాల పేరిట అక్రమ అరెస్టులు చేస్తూ కేసులు పెడుతూన్నారని, కార్మిక హక్కులను చట్టబద్ధంగా పొందేందుకు, సాధించేందుకు కార్మికులందరూ ఐక్యంగా భవిష్యత్తు పోరాటాలకి కదిలి రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర నాయకులు అన్నారు ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వంలో ఏ వర్గానికి చెందిన కార్మికులు కూడా సుఖంగా బతికే పరిస్థితి లేదని రోజు రోజులకు విపరీతమైన దాడులు వారి జీవితాలపై ఆట్లాడుకునే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఇలాంటి సందర్భంలో ఐక్య పోరాటానికి ప్రజలందరూ సిద్ధం కావాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కురుపాంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మాకూ అంటూ తలలు పట్టు కుంటున్నారు తెలుగు దేశం పార్టి కేడర్... రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టి నాయకులు ,కార్యకర్తలు పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చేందుకు ఐక్యం గా ఉత్సాహంగా ముందుకు వెళుతుండగా... కురుపాం నియోజకవర్గంలో మాత్రం ఆధిపత్యం కోసం వెంపర్లాడుతూ వర్గాలు గా వౌడి పోయి కేడర్ ను అయోమయంలో కి నెట్టి వేస్తూ గందరగోళం సృష్టిస్తూ ఇదేం ఖర్మ తెలుగు దేశానికి అన్నట్లు వ్యవహరిస్తున్నారు నాయకులు... గ్రామ స్థాయిలో కీలకమైన కార్యకర్తలు ఎప్పుడు ఎవరు వచ్చి ఎక్కడ కి పిలుస్తారో....ఎవరు వద్దంటూ హుకుం జారీ చేస్తున్నారో ..మాకెందుకు ఈ ఖర్మంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆఖరికి నాయకులు పై అదిష్టానానికి పిర్యాదు ఒకరు పై ఒకరు చేసుకుని పెద్దలు సమక్షంలో పంచాయతీ లు జరిగిన నాయకులు సమన్వయం కాలేకపోతున్నారు. ఈ తీరు కేడర్ లో తీవ్ర అసంతృప్తి నింపుతుంది.బుధవారం రాష్ట్ర పార్టీ దిశానిర్దేశం చేసిన " ఇదేం ఖర్మ రాష్ట్రానికి" ఇరువర్గాలు ఏక కాలంలో ఒకే ప్రాంతంలో నిర్వహించారు. దీంతో తూర్పు ముతా మొండెం ఖల్ ప్రాంతం కేడర్ తలలు పట్టుకోవాల్సి వచ్చింది. సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ శత్రుచర్ల. విజయరామరాజు ,నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగధీశ్వరి వర్గం ఉదయపురం ,వలసబల్లేరు లలో కార్యక్రమం చేపడితే.... కొంచెం ముందుకు తిత్తిరి లో మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తి. లక్ష్మణరావు ఆద్వర్యంలో ఆశావహులు పువ్వుల. లావణ్య ,బిడ్డిక.పద్మావతి ,తమ్మయ్య మరికొందరు పోటీగా చేపట్టారు.... గ్రామ స్థాయిలో కార్యకర్తలు ఎక్కడ కి వెళ్ళాలో అర్థం కాక కొందరు దాక్కో వలసిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికే పలుమార్లు అదిష్టానం అందరూ కలిసి పార్టీ అభివృద్ధి కై పనిచేయాలని సూచనలు ,హెచ్చరిక చేస్తూ తలంటిన వీరు తీరు మారడం లేదని కేడర్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇదే ధోరణి కొనసాగితే పార్టీ పరువు మరింత దిగజారడం తప్పదని కార్యకర్తలు చెప్పకనే చెపుతున్నారు.

జేబులు చిల్లై పోతున్నాయంటూ ఆశావహులు ఆవేదన

టికెట్ ఖరారు పై తెలుగు దేశం పార్టి అదిష్టానం ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే రోజు వారి ఖర్చులు తడిసి మోపెడయ్యి జేబులు చిల్లై పోతున్నాయంటూ కేడర్ దగ్గర ఆవేదన వెళ్ళగక్కుతున్నారు....ఆశ చూపిస్తూ ఇరు వర్గాల నేతలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం వబ్బం గడుపు కుంటున్నారన్న విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి.

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్ : మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. కొమరాడ మండలం బట్టిమొగవలస గ్రామం లో 16వ తేదీన మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ బి. ఎస్. బి. రావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ నిశాంత్ కుమార్ మెగా వైద్య శిబిరం బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ మెగా వైద్య శిబిరం లో ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ బి రామ్మోహన్రావు, చాతి ఊపిరితిత్తులు షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ నల్ల దుర్గాప్రసాద్ , జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చింత స్వరూప్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి వాసుదేవరావు, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కె. శ్రీ రేఖ,చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ఎం సత్యనారాయణమూర్తి, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కె. రాజీవ్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు, సంతాన సాఫల్య డాక్టర్ యాళ్ల ధీరజ్ హాజరై వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు.ప్రజలందరూ ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి. సూర్యారావు, మెంబర్లు పి.ప్రకాష్, బి.జయ బాబు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు వాలంటీర్ల నిరసన

విశాలాంధ్ర - బెలగాం : ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు తమపై ప్రచురించిన అసత్య, దురుద్దేశ పూర్వక కథనాలకు నిరసనగా నియోజకవర్గం గ్రామ, వార్డు వాలంటీర్లంతా భారీ యెత్తున నిరసనలతో పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం దద్దరిల్లింది. తమపై తప్పుడు కథనాలు ప్రచు రించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలకు తగిన బుద్ధి చెబుతామని, కుల, మత, పార్టీలకతీతంగా కరోనా లాంటి ప్రణాంతక వ్యాధి వీరవిహారం చేసిన దశలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించిన తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న చంద్రబాబు నాయుడుకు తగిన బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తూ వస్తున్న వ్యవస్థపై దేశంలో పలు రాష్ట్రాలతో పాటు అనేక ప్రపంచ స్థాయి సంస్థలు మెచ్చుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంనకు మంచి పేరు వస్తుందనే పరిస్థితిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, వారి పచ్చ పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు ఇటీవల కాలంలో వాలంటీర్ వ్యవస్థపై బురద జల్లుతూ దురుద్దేశ పూర్వకంగా అసత్య కథనాలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఈ నేపథ్యంలో వాలంటీర్లపై ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలు ప్రచురించిన అసత్య కథనాలకు నిరసనగా బుధవారం పార్వతీపురం నియోజకవర్గంలోని వాలంటీర్లంతా కలసి జిల్లా కేంద్రంలో బెలగాం గూడ్స్ షెడ్ రోడ్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి "మేము వేగులం కాదు - ప్రజా సేవకులం" అన్న నినాదాలతో హోరెత్తించారు. చంద్రబాబు తమ వైఖరిని మార్చుకోవాలని లేకుంటే తామంతా మరింత సంఘటితమై భవిష్యత్ లో మరిన్ని నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. నియోజకవర్గం నలుమూలల నుండి వేలాది మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి చేరుకుని ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికల కథనాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించి భారీ మానవహారంగా ఏర్పడి రోడ్డుపై బైఠాయించారు. తమపై అసత్య, దురుద్దేశ పూర్వక కథనాలు వ్రాసిన ఆ రెండు పత్రికలకు చెందిన పేపర్లను నడిరోడ్డు మీద దగ్ధం చేసి భవిష్యత్ లో తమ వాలంటీర్ వ్యవస్థపై మరొక్కసారి అసత్య కథనాలు ప్రచురించినా ఊరుకునేది లేదని, తమని కించ పరుస్తూ, తమ మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన చంద్రబాబు నాయుడుకు భవిష్యత్ లో తప్పకుండా తగిన బుద్ధి చెప్పి తీరుతామన్నారు. అనంతరం కూడలి సమీపంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల పార్వతీపురం మునిసిపాలిటీ, పార్వతీపురం బలిజిపేట, సీతానగరం మండలాల నుండి గ్రామ వార్డు వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్, స్థలం జెసి ఓ ఆనంద్ పరిశీలన

విశాలాంధ్ర - కొమరాడ: ప్రభుత్వ పెట్రోల్ బంకులు ఏర్పాటుచేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని జెసి ఆనంద్ సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా మండల కేంద్రంలో ఉన్న సొసైటీ గుడం నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి వినియోగంలోకి అందుబాటులోకి తేవాలని ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం కొమరాడ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మరియు అలాగే దేవి కోన పంచాయతీ వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంకుల ఏర్పాటు నిమిత్తం పరిశీలించారు. పెట్రోల్ బంకులకు అనుకూలంగా ఉందా లేదా అని రెవెన్యూ అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఒకటి ప్రభుత్వ పెట్రోల్ బంకు రెండోది జిసిసి వారు చేపడుతున్న పెట్రోల్ బంకు స్థలాలను పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ఏమేరకు జరుగుతుంది రైతుల వద్ద నుంచి దాన్నే తేమశాతాన్ని ఏ విధంగా పరిశీలిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం చూసే యంత్రాన్ని పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ రాధాకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకరరావు, మండల సర్వే స్వామి నాయుడు ఆర్ఐ శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

స్వంతమండలంలోని మిల్లులకు ధాన్యాన్ని జియోటాగ్ చేయండి

విశాలాంధ్ర - సీతానగరం : రైతుల ధాన్యాన్ని ట్రక్ షీట్లు కొట్టాక స్వంతమండలంలోని మిల్లులకు తరలించేలా అధికారులు అదేశాలు జారీచేయాలని జోగ మ్మపేట సర్పంచ్ కళ్యాముపూడి సింహాచలం,గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేశారు.బుదవారం వారు మాట్లాడుతూ ఈఏడాది ధాన్యం కొనుగోలుగూర్చి అధికారులు చేసిన ప్రకటనలు మేరకు రవానాకు వాహనాలు త్వరితగతిన పంపించి తరలింపు చేయించాలని కోరారు.మండలంలో 15,486 ఎకరాల ఈపంట నమోదు జరిగినందున ఇప్పటివరకు పదిశాతంలోపే వెళ్ళినపుడు రైతులు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న తీరును గమనించాలని కోరారు. రైతులకు గోనే సంచులు కూడా ఇవ్వాలని, ట్రక్ షీట్లు తీసిన వెంటనే తరలించాలని కోరారు.

పని సర్దుబాటులలో అవకతవకలను సరిచేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఉపాధ్యాయులు పని సర్దుబాటులో జరిగిన అవతావకలను సరిచేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి రమేష్, ఎస్ మురళీమోహన్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా రమేష్ మురళీమోహన్ విలేకరులతో మాట్లాడుతూ పార్వతిపురం మండల విద్యాశాఖ అధికారి పని సర్దుబాటులో అర్హత ఉన్నవారికి కాకుండా అర్హత లేని వారిని పని సర్దుబాటు చేశారని ఆరోపించారు స్కూల్ అసిస్టెంట్ లెక్కలు గా పనిచేస్తున్న ఉపాధ్యాయులను దూరప్రాంతాలకు వేసి ఎస్జీటీలను దగ్గరగా వేశారని అన్నారు. బంధలుప్పి, తాళ్లబురిడీ ప్రాథమిక పాఠశాలలో రోల్ ఉన్నప్పటికీ ఎస్జీటీలను వేయలేదని ఎన్ ముల్గ హైస్కూల్లో మెర్జైన ఎస్ జి టి అదే స్కూల్లో మాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గా వేయడానికి అర్హత ఉన్నప్పటికీ వేయలేదని 20 కిలోమీటర్ల దూరంలో ఎస్జీటీగా వేశారని అన్నారు. రాయవల్స్ హైస్కూల్లో మెర్జైనా ఉపాధ్యాయుని అదే పాఠశాలలో గ్రామంలో ఉన్న పాఠశాలలో సర్దుబాటు చేయవలసి ఉన్నప్పటికీ చేయవలసి 80 కిలోమీటర్ దూరంలో వేశారని అన్నారు.

కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : విశాఖపట్నం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పార్వతి పురం మన్యం జిల్లాకు చెందిన పలువురు కరాటే విద్యార్థులు మెడల్స్ సాధించారు. బుధవారం మెడల్స్ సాధించిన విద్యార్థులకు పలువురు అభినందించారు పార్వతీపురం.సురేష్ స్కూల్ కు చెందిన సిహెచ్. మీతుల్లి లి(కతా లో –సిల్వర్ మెడల్)లి లికుమిటీ లో గోల్డ్ మెడల్)లి లి2.బ్రాంచ్ హై స్కూల్ కి చెందిన దీపక్ కుమిటీ లో గోల్డ్లి లిమెడల్)3. ఈశ్వర్ కుమిటీ లో గోల్డ్లి లిమెడల్)4. చరణ్ కుమితేలి లిలో గోల్డ్ మెడల్)లి లిగర్ల్స్ హై స్కూల్ కి చెందిన 5.%%. రేణుకలి లి(కుమిటీ లో గోల్డ్ మెడల్)6. కురుపాం కి చెందిన పి.గిరి కుమిటీ లో గోల్డ్ మెడల్ 7. సాలూరు కి చెందిన .లి లిమహేష్ కుమితే లో సిల్వర్ మెడల్ సాధించి నట్లు కోచ్.ఎస్.నాగేశ్వరరావు తెలపగా చీఫ్ కోచ్. గోపాల్ రావు అబినదిచారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులకులి లిముఖ్యఅతిథిగా విచ్చేసిన హీరో సినీ నటుడు సుమన్ మరియు మాజీ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పతకాలు అందజేశారు. ఇలాంటి పతకాలు మరెన్నో పెద్ద స్థాయిలో విజయం సాధించి సత్తా చాటాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం కోచ్ ఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన జిపిడిపి శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : పంచాయతీల అభివృద్ధికి జిపిడిపి శిక్షణా ఎంతోఉపయోగకరం: జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సత్యనారాయణ విశాలాంధ్ర, సీతానగరం: గ్రామ పంచాయతీలఅభివృద్ధికి గ్రామ పంచాయతీల ప్రణాళిక అభివృద్ధి శిక్షణ ఎంతో దోహదపడుతుందని జిల్లాగ్రామ పంచాయతీ అధికారి బి.సత్యనారాయణ తెలిపారు.బుదవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జిపిడిపి, బిపిడిపి, డిపిడిపి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శన చేశారు. గ్రామ పంచాయతీ, సచివాలయాల అభివృద్ధి ప్రణాళికలుగూర్చి వివరించారు. ఇటువంటి శిక్షణలవల్ల పలుఅంశాలను తెలుసుకోవడంవల్ల ప్రణాళిక బద్ధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, మండల పంచాయతీ విస్తరణ అధికారి వర్మ, రిసోర్స్ పర్సన్లు పలు అంశాలను వివరించారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం నేటితోముగిసినట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బలగ రవనమ్మ, జడ్పీటీసీ బాబ్జి, వైస్ ఎంపీపీలు పరువాడ విజయలక్ష్మి, సూర్యనారాయణ,సర్పంచులు, ఎంపిటిసిలు, సెక్రటరీలు, సచివాలయాలసిబ్బంది, ఉపాధిహామీ పథకం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేగులం కాదు..... ప్రజా సేవకులం

పట్టణ ప్రధాన రహదారి పై బైఠాయించి నిరసన తెలిపిన వాలంటీర్లు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : మేము వేగులం కాదు ప్రజా సేవకులం అన్న నినాదంతో బుధవారం నియోజకవర్గంలోని గ్రామ, వార్డు వాలంటీర్లు అంతా భారీ ఎత్తున నిరసనలతో పట్టణ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మత, పార్టీలకతీతంగా కరోనా లాంటి ప్రణాంతక వ్యాధి వీరవిహారం చేసిన దశలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించిన తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న చంద్రబాబు నాయుడుకు, కొన్ని పచ్చ పత్రికలకు తగిన బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తూ వస్తున్న వ్యవస్థపై దేశంలో పలు రాష్ట్రాలతో పాటు అనేక ప్రపంచ స్థాయి సంస్థలు మెచ్చుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంనకు మంచి పేరు వస్తుంది అనే పరిస్థితినీ చూసి ఓర్వలేని ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు, వారి పచ్చ పత్రికలు ఇటీవల కాలంలో వాలంటీర్ వ్యవస్థపై బురద జల్లుతూ దురుద్దేశ పూర్వకంగా వరుసపెట్టి అసత్య కథనాలు ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు తీవ్రంగాప్రయత్నించడంఅన్యాయమన్నారు.చంద్రబాబు తమ వైఖరిని మార్చుకోవాలని లేనిచో తామంతా మరింత సంఘటితమై భవిష్యత్లో మరిన్ని నిరసన కార్యక్రమాలు ఉధృతం చేయడంతో పాటు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలో గల బలిజిపేట, సీతానగరం, పార్వతిపురం మూడు మండలాలు పురపాలక సంఘం వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మెరుగుపరచాలి

మున్సిపల్ అధికారులను కోరిన స్థానికులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరాలో వస్తున్న అంతరాయాలను మెరు గుపరిచి సక్రమంగా ప్రతిరోజు తాగునీటిని కుళాయిల ద్వారా సరఫరా చేయాలని బుధ వారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జీ రవికుమార్తో పాటు స్థానికులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సరఫరా అధ్వానంగా మారిందన్నారు. ప్రస్తుతం నాలుగైదు రోజులకు ఒకసారి కొళాయినీరు సరఫరా చేస్తున్నారన్నారు. వర్షాకాలం లో బురద నీరు సరఫరా చేయడం వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. నాగావళి నదిలో పుష్కలంగా నీరు ఉందని, తోడెందుకు మోటార్లు ఉన్నాయని, నిల్వ చేసేందుకు రిజర్వాయర్లు ఉన్నాయని సరిపడా ఎందుకు నీరు ఇవ్వటం లేదన్నారు. ఇప్పటికైనా సక్రమంగా తాగునీరందివ్వాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్ స్పందిస్తూ నీటి సరఫరాపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తొందరలోనే మున్సిపాలిటీలోని 30 వార్డులకు ప్రతిరోజు నీటి సరఫరా ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ప్రతీ పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నెలకొల్పాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ప్రతి పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొత్సనర్సింగరావు అన్నారు. బుధవారం ప్రతీ పంచాయితీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలనీ, ధాన్యం సేకరించిన వారం లోపలే రైతులకు డబ్బులు చెల్లించాలనీ, బస్తా ధాన్యంకి 3000 రూ.లు చెల్లించాలనీ డిమాండ్ చేస్తూ పార్వతీపురం మండలంలోని ఆర్కే బట్టివలస, కోరీ, నడిమి గడబవలస గ్రామాల్లో రైతులు అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్), శ్రీకాకుళం-పార్వతీపురం మన్యం జిల్లాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ బొత్స నర్సింగరావు మాట్లాడుతూ ఎన్నో కష్ట, నష్టాలకి ఓర్చి రైతాంగం పంటలు పండిస్తుంటే పాలకులు సరైన మద్దతు ధరనివ్వడం లేదనీ, ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకుండా రైతులు నష్టపోయేలా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనల మీద ప్రకటనలు చేస్తున్నా, ఆచరణలో ఇప్పటికీ ఆర్బీకే కేంద్రాలను చాలా ప్రాంతాల్లో ఏర్పాటు చేయలేదని, ఫలితంగా రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు చాలా తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతాంగం పెద్దఎత్తున ఉద్యమించినా, రైతుల పంటలకు స్వామినాథన్ కమీషన్ చెప్పిన సూచనల ప్రకారం కనీస మద్దతు ధరలను ఇవ్వడం లేదని, కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం లేదనీ విమర్శించారు. అందుకే జిల్లాలో అన్ని రైతు సంఘాలు, రైతు-కూలీ సంఘాలు సంయుక్తంగా తేదీ.16-12-20022న పార్వతీపురం కలెక్టరేట్ పెద్ద ధర్నా నిర్వహిస్తున్నాయనీ, ఈ ధర్నాని విజయవంతం చేయాలని రైతాంగానికి పిలుపునిచ్చారు.

కార్యాలయాల సముదాయంలో

ప్రకృతి వ్యవసాయ కూరగాయలు అమ్మకం

విశాలాంధ్ర - పార్వతీపురం : సేంద్రీయ ఎరువులవాడకంద్వారా, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగుచేస్తున్న వ్యవ సాయ ఉత్పత్తులను ఆహారంలో వినియోగి ంచడంద్వారా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టరు తెర్లి. జగన్మోహనరావు అన్నారు.బుదవారం జిల్లాకార్యాలయాల ప్రాంగణంలో జిల్లా వ్యవసాయశాఖ, కమ్యూనిటీ మేనేజ్డ్ బేస్ ప్రకృతి వ్యవసాయసిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూరగాయల అమ్మకాలను డిపిఎం షణ్ముఖరాజు ప్రారంభం చేశారు. ప్రతీరోజు ఇక్కడ ప్రకృతి వ్యవసాయసాగు కూరగాయలు అమ్మకాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టరు జగన్మోహన్ పాల్గొని ప్రకృతివ్యవసాయ ఉత్పత్తుల లాభాలను వివరించారు. వీటివల్ల రోగాలు దరిచేరవని చెప్పారు. ఈకార్యక్రమంలో సిబ్బంది మంతిని మానస, ప్రశాంతి,శ్రీరాములు, నరసింహ, బందలుప్పి రైతు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాలాంధ్ర - సీతానగరం : ఎమ్మెల్యే జోగారావు నిధులు మంజూరు చేయడంతో మండలకేంద్రంలో రాజశేఖర రెడ్డి బొమ్మదగ్గర నుంచి పెదభోగీలి చర్చివరకు వెళ్లే ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు నిర్మాణానికి బుదవారం శంకుస్థాపన చేశారు. కార్యకర్తలు చేతుల మీదుగా రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద బోగీలి పంచాయతీ వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.